ప్రజాశక్తి
మంగళవారం 8 ఆగస్టు 2023 8 పేజీలు


ప్రకాశం


బాపట్ల

ఖరీఫ్‌కు కష్టకాలం

- సీజన్‌లో సరైన వర్షాలు కరువు
- గడువు సమీపిస్తున్నా

33వేల ఎకరాల్లోనే పంటల సాగు



ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

ఈ ఏడాది వర్షాలు ఆశాజనకంగా ఉంటాయని భావించారు. వేసవిలోనూ అకాల వర్షాలు కురిశాయి. వాటి వల్ల లాభం లేదు. నష్టమే జరిగింది. ఇపుడు సీజన్‌లో వర్షాలు సక్రమంగా లేవు. ఖరీఫ్ సీజను పూర్తయింది. ఆగస్టు నెలాఖరు వరకే సమయం ఉంది. ఆ తర్వాత వర్షాలు కురిసినా ఫలితం లేదు.ఇప్పటికే లక్ష ఎకరాల్లో వివిధ పంటలు సాగు కావాల్సిఉంది. కేవలం 33వేల ఎకరాల్లోనే వివిధ పంటలు సాగయ్యాయి.అవి కూడా ఆశాజనకంగా లేవు. కేవలం 6 శాతం మాత్రమే సాగు జరిగింది. ఇంకా 94 శాతం పంటలు వేయాల్సి ఉంది. ఈనెలాఖరుకు సాధారణంగా ఖరీఫ్ గడువు ముగుస్తుంది.ఈ నెలలో వర్షాలు పడితే తప్ప ఖరీఫ్‌పై ఆశలు వదులుకోక తప్పదు. కోట్లాది రూపాయల దిగుబడులు చేజారనున్నాయి. వాతావరణ పరిస్థితుల చూస్తే వర్షాలు పడతాయా? లేదా?అనే సంశయనం కలుగుతోంది. ఎండలు కూడా ఎక్కువగానే ఉంటున్నాయి. వాతావరణ సమతుల్యత కూడా లోపించింది. జూన్‌లో సాధారణ వర్షపాతం 57.9 మిల్లీమీటర్లకు గానూ 45.1 మిమి కురిసింది.ఆరంభంలోనే వర్షాలు లేకుండా పోయాయి. జులైలో 87.8 మీల్లిమీటర్లు గానూ 85.5 మిల్లీమీటర్లు కురిసింది. సాధారణంగా కన్నా 5 మండలాల్లో మాత్రమే ఎక్కువగా నమోదైంది. సాధారణ వర్షపాతం 17 మండలాల్లో పడింది. మరో 16 మండలాల్లో సాధారణ కన్నా తక్కువ పడింది. ఇక్కడ పంటల సాగు ప్రశ్నార్థకంగానే మారింది. జిల్లా అంతటా చూసినా సాగు ఆరు శాతమే జరిగింది. అంటే ఖరీఫ్ సాగు ఏమాత్రం ఆశాజనకంగా లేదు. ఖరీఫ్‌లో 4.24 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవ్వాల్సి ఉండగా కేవలం 33,139 ఎకరాల్లో పంటల సాగు అయ్యాయి. ఖరీఫ్‌లో ఎక్కువగా సాగు చేసే కంది 79,761 ఎకరాలకు గానూ 570 ఎకరాల్లో సాగు చేశారు.పత్తి 33. 918 ఎకరాలకుగానూ 5,429 ఎకరాల్లో వేశారు. మిర్చి 20,722 ఎకరాలకుగానూ 169 ఎకరాలు, వరి 14,622 ఎకరాలకు గానూ 235 ఎకరాల్లో సాగయింది. మిగతా పంటలు స్వల్పంగానే సాగయ్యాయి. సజ్జ 558 ▶ 2లో

ఆత్మహత్యకు అనుమతి ఇవ్వండి



కలెక్టర్‌కు మాజీ ఎంపిటిసి జాలే రూబేను వినతి

▶ 4లో

ఖరీఫ్‌కు కష్టకాలం

(మొదటి పేజీ తరువాయి)

ఎకరాలు, మొక్కజొన్న 737 ఎకరాలు, కొర్ర 176 ఎకరాలు, పెసర 75 ఎకరాలు, మినుము 20 ఎకరాలు, నువ్వు 401 ఎకరం, వేరుశనగ 228 ఎకరాలు, ఆముదం 327 ఎకరాలు, టమోటా 113 ఎకరాలు, కూరగాయలు 510 ఎకరాల్లో సాగయ్యాయి. ఈనెలాఖరులోపు వర్షాలు కురవకపోతే ఖరీఫ్ పంటలపై దాదాపుగా ఆశలు వదులుకోవాల్సిందే. ఇప్పటికే చాలా పంటలకు అదునుదాటింది. నువ్వు సాగు కష్టం. ఏదేమైనా వర్షాలు ప్రశ్నార్థకంగా మారాయి. ఖరీఫ్‌కు కష్టకాలం వచ్చింది. రైతులు వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రంలో సోమవారం నాడు 1701 పొగాకు బేళ్లు అమ్మకానికి వచ్చాయని వేలం నిర్వహణాధికారి ఎస్ రామారావు తెలిపారు. వేలం కేంద్రానికి అక్కచెరువుపాలెం, గోగినేనివారిపాలెం, పైడిపాడు గ్రామాలకు చెందిన రైతులు 1701 బేళ్లను అమ్మకానికి ఉంచారు. అందులో 1537 బేళ్లు కొనుగోలు చేయగా మిగిలిన 134 బేళ్లు వివిధ కారణాల చేత ఇంటికి తిరుగుముఖం పట్టాయి. అత్యధిక ధర రూ.271, అత్యల్ప ధర రూ.150, సరాసరి ధర రూ.262.56 పలికిందన్నారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

బాపట్ల జిల్లా, బల్లికురవ మండలం, కూకట్లపల్లి గ్రామానికి చెందిన కాట్ల ఏడుకొండలు (లేటు) తండ్రి అంజయ్య గారికి చెందిన పార్టెషన్ ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. గొర్రెపాడు గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 313/1 లో య 1.32 సెంట్లు, వ్యవసాయ భూమి దస్తావేజు నెం 11505/2001 తో రిజిస్టర్ కాబడిన ఈ దస్తావేజులు పోయినవి. 10రోజుల క్రితం నరసరావుపేట నుండి బస్‌లో కోప్పెరపాడు వస్తుండగా సదరు దస్తావేజుల కవర్ పోయినది. దొరికిన వారు క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
కాట్ల కిషోర్ బాబు తండ్రి ఏడుకొండలు,
కూకట్లపల్లి (గ్రా), బల్లికురవ (మం), బాపట్ల జిల్లా
సెల్ 9182122316

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO 400/2021

కొడవటికంటి సుగుణ రావు .. వాది
వర్సస్
కదం వెంకట రమణ .. ప్రతివాది

To
ప్రతివాది చిరునామా
కదం వెంకట రమణ తండ్రి లేట్ వెంకటేశ్వర్లు, హిందూ, వయస్సు 36 సంవత్సరాలు, ప్రైవేట్ ఉద్యోగి, బండి సుబ్బయ్య కాలనీ, సినిమా థియేటర్ దగ్గర, కొమరోలు గ్రామము, కొమరోలు మండలము, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 08-08-2023న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 07-08-2023

ఇట్లు
శ్రీ ఎ.తిరుమల ప్రసాద్,
వాది పరం అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. 9393442442

HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE.
DISPUTE NO 24 OF 2022

Between
M/s Sri Sai Anjana Chit Funds India Pvt Ltd. Represented by its Foreman/Branch Manager, Ongole ....Disputent
Versus
Cheeda Rama Rao and others ....Opponents

To
Opp-1) Cheeda Rama Rao,
S/O Venkaeswarlu hindu, Occ- Business and residing at D.No 05-20, Bus stand center, Santhanuthalapadu post and mandal, Prakasam District.

పై నెంబరు దావా యందు నీకు chit Registrar గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననునూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున chit Registrar గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు పై నెంబర్ దావా మీయొక్క హాజరు నిమిత్తమై తేదీ16.08.2023నకు వాయిదా అయి యున్నది కనుక ఆరోజు ఉదయం 10 .30 నిమి.లకుమీరు స్వయంగా వచ్చి chit Registrar గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకముగా తెలియజేయవలేయను లేని యెడల నీకు పరోక్షంగాతీర్మాణం చేయబడును అని తెలియజేయడమైనది

// Order by //
Deputy Registrar of Chits
Ongole.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

బాపట్ల జిల్లా, మార్టూరు మండలం, మార్టూరు గ్రామానికి చెందిన కామినేని నాగభూషణం గారి కుమారుడు వెంకటేశ్వర్లు మరియు పఠాన్ ఇమాం ఖాన్ గారి కుమారుడు ఖాలేషావలి గార్ల ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. సర్వే నెంబర్ 626/1 లో య 1.98 సెంట్లు, సర్వేనెంబర్ 626 /2డి లో య 0.25 సెంట్లు వెరసి య 2.23సెంట్లు స్థిరాస్తీ ఒరిజినల్ పవర్ ఆఫ్ అటార్నీతో కూడిన విక్రయ అగ్రిమెంట్ దస్తావేజు నెం 3797/2010 తో రిజిస్టర్ కాబడిన ఈ దస్తావేజులు పోయినవి. 10రోజుల క్రితం మార్టూరు లోని తన ఇంటివద్ద నుండి మార్టూరు సబ్ రిజిస్టార్ ఆఫీస్ కు బైక్ పై వస్తుండగా సదరు దస్తావేజు ల కవర్ పోయినది. దొరికిన వారు క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
పఠాన్ ఖాలేషావలి తండ్రి ఇమాం ఖాన్,
మార్టూరు(గ్రా) (మం), బాపట్ల జిల్లా
సెల్ 9440163923

మహారాజశ్రీ ఒంగోలు ఒకటవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
IA NO 237/2020 In OS NO 271/2015

Between
గడ్డం ధనలక్ష్మి being మైనరు Rep by mother జి వెంకట నారాయణమ్మ వగైరాలు .... పిటిషనర్లు
And
గడ్డం కాంతమ్మ వగైరాల ....రెస్పాండెంట్స్

To
ఆర్4) కరిచేటి సుజాత భర్త శ్రీకాంత్, నివాసం డోర్ నెం.37-1-413(90) రామ్ నగర్,ఐదవ లైను ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ ఫైనల్ డిక్రీ పిటిషన్‌లో 4వ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా పంపిన నోటీసులు తీసుకొననందున కోర్టు వారు మీకు నోటీసు జారీ చేయ నిమిత్తం తేదీ 21.08.2023 న వాయిదా వేసి సదరు వాయిదాను ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా రోజున ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు లేనియెడల మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది 21.08.2023

ఇట్లు
గుడిపూడి సురేంద్ర
ఎం ప్రమోద్
జే అనిల్ కుమార్
పిటిషనర్స్ తరపున అడ్వకేట్స్ ఒంగోలు

చేనేత కార్మికులను కాపాడుకుందాం

ప్రజాశక్తి-కొండపి



చేనేత కార్మికులు నేసిన వస్త్రాలను చూపిస్తున్న గ్రంథపాలకుడు కోటేశ్వరరావు

చేతితో వస్త్రాలు నేసే కార్మికులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని కొండపి గ్రంథపాలకుడు బి కోటేశ్వరరావు పాఠకులకు తెలిపారు. సోమవారం నాడు కొండపి శాఖ గ్రంథాలయంలో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఉత్తర్వుల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. చేనేత వస్త్ర ప్రదర్శన నిర్వహించగా పాఠకులు, ప్రజలు చేనేత వస్త్రాలు తిలకించారు. ఈ సమావేశంలో గ్రంథపాలకుడు కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలందరూ చేనేత వస్త్రాలు కొనుగోలు చేయాలని కోరారు. తద్వారా చేనేత కుటుంబాలకు ఆసరా దొరుకుతుందని ప్రజలకు వివరించారు.

మహారాజశ్రీ ఒంగోలు 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
IA NO 238/2020 In OS NO 271/2015

Between
గడ్డం ధనలక్ష్మి being మైనరు Rep by mother జి వెంకట నారాయణమ్మ వగైరాలు .... పిటిషనర్లు
And
గడ్డం కాంతమ్మ వగైరాల ....రెస్పాండెంట్స్

To
ఆర్4)కరిచేటి సుజాత భర్త శ్రీకాంత్, నివాసం డోర్ నెం.37-1-413(90) రామ్ నగర్, ఐదవ లైను ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ ఫైనల్ డిక్రీ పిటిషన్‌లో 4వ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా పంపిన నోటీసు తీసుకొననందున కోర్టు వారు మీకు నోటీసు జారీ చేయ నిమిత్తం తేదీ 21.08.2023 న వాయిదా వేసి సదరు వాయిదాను ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా రోజున ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపర చుకొనగలరు లేనియెడల మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది 21.08.2023

ఇట్లు
గుడిపూడి సురేంద్ర
ఎం ప్రమోద్
జే అనిల్ కుమార్
పిటిషనర్స్ తరపున అడ్వకేట్స్ ఒంగోలు

మహారాజశ్రీ ఫ్యామిలీ జడ్జి వారి కోర్టు లో ఒంగోలు
MC.No.5/2023

బిట్వీన్
గట్టుపల్లి మీనా మరియు ఇతరులు .. పిటిషనర్స్
మరియు
గట్టుపల్లి సుబ్బారాయుడు .... రెస్పాండెంట్

To
గట్టుపల్లి సుబ్బారాయుడు తండ్రి సిద్ధేశ్వర రావు, మెసన్ మేస్త్రి, ప్రస్తుత నివాసం: కేర్ ఆఫ్ నారాయణ రెడ్డి మేస్త్రి, పూరిగుంట్ల గ్రామం, వెలిగొండ్ల మండలం ప్రకాశం జిల్లా.

పై నంబర్ పిటిషన్ లో పిటీషనర్ మీపై నిర్వహణ నిమిత్తం భరణం కోసం మెయింటెనెన్స్ కేసు ఒంగోలు ఫ్యామిలి జడ్జి వారి కోర్టు లో MC.No.5 /2023 నంబర్ గల కేసుకు దాఖలు చేయగా గట్టుపల్లి సుబ్బరాయుడు అను నీ హాజరు నిమిత్తము కోర్టు వారి ద్వారా ఎన్ని సార్లు నోటీసులు పంపించినను నీవు ఉద్దేశపూర్వకముగా నోటీసులు తీసుకొని యుండలేదు. కావున నీకు తెలియజేయునది ఏమనగా పై పలకరించిన కేసు నీహాజరునిమిత్తము 01.09.2023 నకు వాయిదా అయి యున్నది. కావున ఆ రోజు ఉదయం.. 10.00 గంటలకు నీవు గాని నీ న్యాయవాది గాని ఫ్యామిలి కోర్టు నకు హాజరు అయి కేసు నడిపించుకోగలరు లేని యెడల కోర్టు వారు మీ పరోక్షమున కేసు విచారణ చేయగలరని. ఇందు మూలముగా తెలియపరచడమైనది.

// గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేదీ : 07-08-2023

ఇట్లు
షేక్ సకినా బాను
పిటిషనర్ తరపు న్యాయవాది,
జిల్లా కోర్టు ఎదురు ఒంగోలు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO 11/2019

గద్దల షాలేం రాజు .. వాది
వర్సస్
షేక్ రహమతుల్లా .. ప్రతివాది

To
షేక్ రహమతుల్లా తండ్రి పీరావాలి, వయస్సు 50 సంవత్సరాలు, ముస్లిం, కొంగలవీడు రోడ్డు, గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 10/08/2023 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 07-08-2023

ఇట్లు
శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్,
శ్రీ బి.డి గిరి.
వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి: మార్కాపురం
ఓ.ఎస్. 161/2022

యేరువ సురేష్‌బాబు ... వాది
వర్సెస్
మాసునూరి శివక్రిష్ణ ... ప్రతివాది

టు,
మాసునూరి శివక్రిష్ణ,
తండ్రి: యలమందల కోటిలింగం, హిందూ, వయసు: 37 సం॥, నివాసం: ఇంటి నెం: 7-662- జి-31బి, శ్రీనివాస హాల్ రోడ్డు, మార్కాపురం టౌన్. ప్రస్తుత నివాసం: సున్నపు బట్టీలు దగ్గర, కొండేపల్లి రోడ్డు, మార్కాపురం టౌన్ అండ్ మండలం, ప్రకాశం జిల్లా.

పైన తెలిపిన ఓఎస్ 161/2022 నందు ప్రతివాది అయినటువంటి మాసునూరి శివక్రిష్ణ పై కోర్టు నందు పైకం రాబట్టుకునేందుకు దావా దాఖలు చేసి పలుమార్లు బత్తా కట్టియున్నారు. అయిననూ ప్రతివాదికి కోర్టుకు హాజరుపడటం లేదు. దరిమిలా పై కేసును 11-08-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున ఆ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయముగా గానీ లేదా నీ తరపు వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలెను. లేనియెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

మధిరె మల్లికార్జునరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9030526001.

HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE.
DISPUTE NO 23 OF 2022

Between
M/s Sri Sai Anjana Chit Funds India Pvt Ltd. Represented by its Foreman/Branch Manager, Ongole ....Disputent
Versus
Gangineni Srilatha, And Others. ...Opponent

To
Opp-1) Gangineni Srilatha,
W/O Late gangineni Hari Babu, hindu aged about 38 years, R/O D.No 156, Polavarum Village, Mundlamur mandal, Prakasam Dt.
Opp-2) Gangineni Manoj,
S/O Late gangineni Hari Babu, hindu aged about 38 years, R/0 D.No 156, Polavarum Village, Mundlamur mandal, Prakasam Dt.
Opp-3) Maddula Subba reddy, S/0 Papi Reddy, hindu Employee and residing at D.No 06,Pusalapadu village. Prakasam Dt Present working at Divisional Executive Engineer. 0/0 Panchayathi Raj Sub Division, Yerragonda palem mandal, Prakasam Dt.
Opp-4) Malnidi Venkata Rao, S/O Velugondaiah, hindu residing at D.No 03-58, Main Road, Mangamur village, Ongole.
Opp-5) Shaik Nayeem Basha, S/O Jani Basha, muslim, residing at D.No 46-139-539, peerla Manayam, Kumool Road, Pemamitta, Ongole.
Opp-6) Gangavarapu Vasu Babu, S/O Ramakotaiah, hindu Occ- Business and residing at Pedda Ambadi village, Ballikurava mandal, Prakasam Dt.

పై నెంబరు దావా యందు నీకు chit Registrar గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననునూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున chit Registrar గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు పై నెంబర్ దావా మీయొక్క హాజరు నిమిత్తమై తేదీ 16.08.2023నకు వాయిదా అయి యున్నది కనుక ఆరోజు ఉదయం 10.30 నిమి. లకుమీరు స్వయంగా వచ్చి chit Registrar గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకముగా తెలియజేయవలేయను లేని యెడల నీకు పరోక్షంగాతీర్మాణం చేయబడును అని తెలియజేయడమైనది

// Order by //
Deputy Registrar of Chits
Ongole.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ 1345/2022 ఇన్ ఓఎస్.నెం.379/2020

కొప్పరపు ఉమాదేవి ...పిటిషనర్ / వాది
వర్సెస్
గోళ్ళ రాధపరిమిళ వగైరాలు ... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు,
ఆర్1/డి1: గోళ్ళ రాధ పరిమళ భర్త లేట్ మల్లిఖార్జునరావు, 55సం॥లు, హిందు, గృహిణి,
ఆర్2/డి2: గోళ్ళ అజయ్ చరణ్‌తేజ, తండ్రి లేట్ మల్లిఖార్జునరావు, 27సం॥లు, హిందు, విద్యార్థి
ఆర్3/డి3: గోళ్ళ శ్రీజ్యోష్ణ, తండ్రి లేట్ మల్లిఖార్జునరావు, 30సం॥లు, హిందు, ప్రవేట్ ఉద్యోగి, అందరు నివాసం: బేస్తవారిపేట గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా.
ప్రస్తుత నివాసం: ప్లాట్ నెం.506, సాయినిధి టవర్స్, 24-34/167, సంతపేట, ఒంగోలు టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

రాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు 23-12-2021వ తేదిన జారీ చేసిన ప్రిలిమినరీ డిక్రీ షరతుల మేరకు పిటిషన్ షెడ్యూలు ఆస్తులను ఆరు సమభాగములుగా చేసి మూడు భాగములను పిటిషనర్లు / వాదులకు కేటాయించు నిమిత్తము పిటిషనర్లు / వాదులు ఫైనల్ డిక్రీ పరిహారము పొందగోరి పై నెంబరు పిటిషన్‌ను కోర్టులో దాఖలు చేసుకొనియున్నారు. సదరు పిటిషనులో మీకేమైన ఆక్షేపణలు వున్న యెడల మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేది:18.08.2023న ఉదయం 10:30 ని.లకు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీ క్షేపణలు తెలుపుకొన వలయును. లేనిచో మీపరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం : గిద్దలూరు
తేది:07-08-2023
గిద్దలూరు.

శ్రీ ఎస్.వి.నాగేంద్రబాబు
వాదిపరం అడ్వకేటు,
సెల్ నెం.9866802375

ఆర్‌ఎంపిల సమస్యలు పరిష్కరించాలి

ది ఇంకొల్లు మండల హెల్త్ ఫస్ట్ ఎయిడర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు రావినూతల శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాథమిక వైద్యులైన ఆర్‌ఎంపి, పిఎంపిల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ది ఇంకొల్లు మండల హెల్త్ ఫస్ట్ ఎయిడర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు రావినూతల శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. తాము చాలా కాలంగా నగరాలు, పట్టణాలు, గ్రామాలు, మురికివాడలు, పల్లె ప్రజలకు ప్రథమ చికిత్సలు మాత్రమే చేస్తూ జీవనం సాగిస్తున్నామని అన్నారు. ఈ గ్రామీణ వైద్యులు గతంలో ఎంబిబిఎస్ ఇంకా ఆ స్థాయి వైద్యుల వద్ద కనీసం ఐదు సంవత్సరాలు పని చేసి వైద్యం నేర్చుకుని స్వయం కృషి ద్వారా ప్రథమ చికిత్స మాత్రమే చేస్తున్నారని అన్నారు. రాష్ట్రం మొత్తం అన్ని ప్రాంతాల్లో ఈ ప్రాథమిక వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, పగలు, రాత్రి, ఎండ, వానలకు వారి ప్రాంతాల్లో కులమతాలకు, పార్టీలకు అతీతంగా సేవలు చేస్తున్నారు. జబ్బున పడిన వారిని కాపాడుతున్నారు. పేషెంట్లు డబ్బులు ఇచ్చినా, ఇవ్వకపోయినా వైద్యం అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇలాంటి వారికి జీవనోపాధి కల్పించి వారి జీవితాలకు భరోసా ఇవ్వాలని కోరుతూ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని కలిసి తమ గోడు విన్నవించుకున్నామన్నారు. ఆయన స్పందించి తమకు మరింత శిక్షణ, నైపుణ్యం, మెళకువలు నేర్పించడలచి జీవో నెం.429ని విడుదల చేశారన్నారు. ఆ ఉత్తర్వుల ప్రకారం గ్రామీణ వైద్యులకు జిల్లా ప్రభుత్వ వైద్యశాల రిమ్స్‌లో శిక్షణ ప్రారంభించారు. శిక్షణ జరుగుతున్న సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణించారు. దీంతో ఈ విషయం మరుగున పడిపోయింది. తదుపరి ముఖ్యమంత్రిగా వచ్చిన నారా చంద్రబాబు నాయుడు మరో కొత్త జీవో 465ను విడుదల చేశారు. కానీ ఆ జీవో అమలుకు నోచుకోలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఉన్నప్పుడు రాష్ట్రంలోని గ్రామీణ వైద్యులు వారి వారి జిల్లాల్లో వినతి పత్రాలు ఇచ్చి విషయాన్ని పూర్తిగా వివరించారు. సిఎం జగన్ స్పందించి తిరిగి వారికి శిక్షణ, గుర్తింపు, ఉపాధి కల్పిస్తానని, వైఎస్‌ఆర్ ఆశయాలను కొనసాగిస్తానని ఆర్‌ఎంపిలకు భరోసా ఇచ్చారు. ప్రస్తుతం నాలుగు సంవత్సరాలు గడిచినా ఆ హామీ అమలు కాలేదన్నారు. ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు ఎటువంటి సహాయ, సహకారం అందించలేదు. కోవిడ్-19, లాక్‌డౌన్ సమయంలో ఆర్‌ఎంపిలు చాలా ఆర్థిక, మానసిక సమస్యలు ఎదుర్కొన్నారు. ఆ సందర్భంలో కూడా వారికి ఎలాంటి సహాయం లభించలేదు. గ్రామీణ వైద్యులైన తాము ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నామన్నారు. తమకు ప్రభుత్వం నుంచి తగిన శిక్షణ, గుర్తింపు, భరోసా కల్పించాలని వారు కోరారు. ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఇంటింటికీ వైద్యం కూడా గ్రామీణ వైద్యుల పొట్ట కొడుతోందన్నారు. గతంలో ఆగిపోయిన కమ్యూనిటీ పారామెడికల్ శిక్షణ తిరిగి ప్రారంభించాలని, శిక్షణ పూర్తయిన అభ్యర్థులకు ధ్రువపత్రాలు ఇవ్వాలని, ప్రథమ చికిత్స వైద్య వృత్తికి భరోసా కల్పించాలని, జిఒ 429ని పునరుద్ధరించి, తమ గ్రామీణ వైద్యుల కుటుంబాల్లో వెలుగులు నింపాలని శ్రీనివాసరావు కోరారు.

సమస్యలు పరిష్కరించాలని సభ్యుల డిమాండ్

ప్రజాశక్తి-కంభం రూరల్

కంభం మండల కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు పలు సమస్యలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మండలంలోని చిన్న కంభం పంచాయతీలో అక్రమంగా పట్టాలు జారీ చేశారని, అక్రమంగా పట్టాలు పుచ్చుకున్నవారు నాలుగైదు సెంట్ల భూమిని కబ్జా చేస్తున్నారని, దీనిపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంపై చిన్న కంభం సర్పంచి షేక్ రసూల్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గ్రామ సచివాలయాలలో వీఆర్వోలు విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని చినకంభం, ఎల్ కోట సర్పంచులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ఆరోపించారు. తురిమెళ్లలోని శ్మశాన వాటిక స్థలంలో సైతం ఆక్రమణలు జరుగుతున్నాయని అన్నారు. కంభం వై జంక్షన్ సమీపంలో ఆవులు ఎద్దులు వాహనాలకు ఎదురవుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ప్రజా ప్రతినిధులు తెలిపారు. పశువులను పోషించేవారు వీధులలో యథేచ్ఛగా వదిలేస్తున్నారని అన్నారు. ఎంపీపీ చెగిరెడ్డి తులశమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి తదితరులు (ఇన్‌సెట్‌లో) చిన్నయోగయ్య (ఫైల్)

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మాజీ ఎమ్మెల్యే ఉడుముల పరామర్శ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో సోమవారం జరిగింది. అందిన వివరాల ప్రకారం.. కొనకనమిట్ల గ్రామానికి చెందిన వసంతపురం చిన్న యోగయ్య(75) స్థానిక పోలీస్‌స్టేషన్‌లో స్వీపర్‌గా పని చేస్తున్నాడు. రోజులాగానే సోమవారం ఉదయాన్నే లేచి స్టేషన్‌కు బయలుదేరి వెళుతున్నాడు. ఈ క్రమంలో మార్కాపురం నుంచి కనిగిరి వెళ్లే టిప్పర్ లారీ డ్రైవర్ నిద్రమత్తులో ఉండి స్టేషన్‌కు వెళుతున్న చిన్న యోగయ్యను ఢీకొట్టడంతో ముందుకు పడి తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడని బంధువులు తెలిపారు. రెండు నిమిషాలలో యోగయ్య పోలీస్ స్టేషన్‌కు వెళ్లేవాడని, ఇంతలోనే లారీ ఢీకొట్టిందని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి యోగయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి అన్ని విధాలుగా కుటుంబాన్ని ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. వీరితోపాటు మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెద్దవెంకటరెడ్డి, పి వెంకటేశ్వర్లు, వసంతపురం యోగులు, కె వెంకటరెడ్డి ఉన్నారు. మృతుడు వసంతపురం చిన్నయోగయ్య కోలాటంలో మంచి ప్రావీణ్యం సంపాదించారు. కొనకనమిట్లతో పాటుగా చుట్టుపక్కల గ్రామాలలోని యువతీ యువకులకు గతంలో కోలాటం నేర్పించేవారు. మృతుడికి భార్య సుబ్బులు, కుమారుడు యోగయ్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

క్రైమ్ కాలమ్

స్పందన అర్జీలు గడువులోపు పరిష్కరించాలి

జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివ జ్యోతి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్పందన అర్జీలు గడువులోగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.లక్ష్మీ శివ జ్యోతి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన అర్జీలు ప్రభుత్వం విధించిన గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. స్పందన, జగనన్నకు చెబుదాం అర్జీలు రీఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. అనంతరం నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను జిల్లా రెవెన్యూ అధికారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, పశుసంవర్ధక శాఖ జెడి హనుమంతరావు, వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్ సత్తార్, మత్స్య శాఖ జెడి సురేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.



స్పందన నిర్వహిస్తున్న డిఆర్‌ఒ లక్ష్మీ శివ జ్యోతి

సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి శ్రీనివాసరావు మృతి

ప్రజాశక్తి-సంతనూతలపాడు



మండల పరిధిలోని తక్కెళ్లపాడు గ్రామ సిపిఎం శాఖ కార్యదర్శి కామ్రేడ్ మన్నేపల్లి శ్రీనివాసరావు బేల్దారి పనిచేస్తూ ప్రమాదవశాత్తూ ఆదివారం మరణించారు. ఈరోజు వారి గ్రామంలో అంత్యక్రియలు జరిగాయి.. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ ఎస్‌కె మాబు, కంకణాల ఆంజనేయులు, మండల పార్టీ కార్యదర్శి బంకా సుబ్బారావు, మండల నాయకులు నెరుసుల వెంకటేశ్వర్లు, అబ్బూరి వెంకటేశ్వర్లు, ఎస్‌కె మస్తాన్, అన్నవరపు శేషారావు, లక్ష్మీ నారాయణ, ఈదర సుబ్బారావు తదితరులు నివాళులర్పించారు. కామ్రేడ్ శ్రీను సుమారు 20 ఏళ్లుగా సీపీఎం సభ్యుడుగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యకర్తగా పని చేశారు. ప్రస్తుతం శాఖ కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

తాగునీటి సమస్యపై ఫిర్యాదు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలో గోపాల్‌నగర్ ప్రాంత వాసులకు మంచినీరు గ్రామ పంచాయతీ కుళాయిల ద్వారా నీరు అందడం లేదని ప్రజలు పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లినా ప్రయోజనం లేదని, గోపాల్‌నగర్ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఎంపీడీవో షేక్ జమీఉల్లాకూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు జలజీవన్ మిషన్ పథకం కింద కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృథా చేసి ప్రజలకు మంచినీరు ఇవ్వలేక రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ఈ విషయాన్ని ఎంపీడీవోకు తెలియజేయగా వెంటనే సమస్యను పరిష్కరించి గోపాల్ నగర ప్రజలకు నీరు అందిస్తామని, జనసేన పార్టీ నాయకులకు, ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శింగరాయకొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు అయినాబత్తిన రాజేష్, అధికార ప్రతినిధి సంకే నాగరాజు, ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీనివాస్, కార్యదర్శులు అనుమలశెట్టి నాగరాజు, గుంటుపల్లి శ్రీనివాస్, సిహెచ్ శివ, జన సైనికులు, వీర మహిళలు, మరియు గోపాల్ నగర్ ప్రజలు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న మహిళలు

బాధితులకు న్యాయం చేయాలి: ఎస్‌పి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్పందన కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను చట్ట పరిధిలో నిర్ణీత కాలపరిమితిలో విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ స్పందన కార్యక్రమం నిర్వహించి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకొని, వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి చట్ట పరిధిలో విచారణ జరిపి నిర్ణీత కాలవ్యవధిలో అర్జీలను పరిష్కారం చేసి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్‌పి ఆదేశించారు. 'స్పందన' అర్జీలు పునరావృతం కాకుండా పరిష్కరించాలన్నారు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి మహేష్, స్పందన సెల్ ఎస్ఐ హరిబాబు పాల్గొన్నారు.



'స్పందన' కార్యక్రమం నిర్వహిస్తున్న బాపట్ల జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్



మృతిచెందిన వెంకటేశ్వర్లరెడ్డి

మోటారు సైకిల్ బోల్తా..

వైసిపి నాయకుడు మృతి

ప్రజాశక్తి-పొదిలి

మోటారు సైకిల్ అదుపు తప్పిన సంఘటనలో మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన ఉడుముల వెంకటేశ్వర్లరెడ్డి(56) మృతి చెందాడు. ఆయన పొదిలి మండల వైసిపి కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డికి స్వయాన బావ. ఉడుముల వెంకటేశ్వర్ రెడ్డి కొనకనమిట్లలో ఒక కార్యక్రమంలో పాల్గొని బైక్ మీద వస్తుండగా దొనకొండ అడ్డరోడ్డు సమీపంలో ఆయన ప్రయాణిస్తున్న మోటారు సైకిల్ అదుపు తప్పి కింద పడింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనను పొదిలి ఉడుముల హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సందర్భంగా కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైసిపి నాయకులు వైద్యశాలకు వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

3వ వార్డుకు ఉప ఎన్నికలు

ప్రజాశక్తి-కొండపి: కొండపి మండలంలోని మూడు పంచాయతీలకు సంబంధించిన మూడు వార్డులకు ఉప ఎన్నికలకు నేటి నుంచి నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు ఎంపిడివో ఎంవి రమణమూర్తి తెలిపారు. ప్రజాప్రతినిధులు చనిపోయి ఖాళీగా ఉన్న కె ఉప్పలపాడు 10వ వార్డు, పెదకండ్లగుంట 10వ వార్డు, చినకండ్లగుంట 4వ వార్డులో ఉప ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ నెల 8వ నుంచి 10వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ, 11వ తేదీ స్క్రూటినీ, 14న నామినేషన్ విత్‌డ్రా, 19న ఓటింగ్, అదేరోజు మధ్యాహ్నం నుంచి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. కె ఉప్పలపాడుకు ఎన్నికల అధికారిగా మండల విద్యాశాఖ అధికారి కె సురేఖ, పెదకండ్లగుంట ఎన్నికల అధికారిగా ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రసూల్, చినకండ్లగుంట ఎన్నికల అధికారిగా మండల విద్యాశాఖ అధికారి-2 రామారావును నియమించినట్లు ఎంపిడివో తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన జాగ్రత్తలు, ముందస్తు చర్యలు తీసుకున్నారు.

తల్లిపాలు అమృతంతో సమానం

ప్రజాశక్తి-పామూరు

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని పామూరు పట్టణ రెండో ప్రాదేశిక ఎంపిటిసి సభ్యులు ఆకుపాటి వెంకటేష్ తెలిపారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సోమవారం పామూరు పట్టణంలోని రెండో సచివాలయ పరిధిలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన ఎంపీటీసీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణులు, బాలింతలకు ఇచ్చే పౌష్టికాహారం ఆవశ్యకతను వివరించి వారికి పౌష్టికాహారం పంపిణీ చేసి అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేంద్ర నాథ్, సిహెచ్‌ఒ సురేష్, ఏఎన్ఎం ప్రేమమ్మ, ఆశాలు లావణ్య, సావిత్రి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఎంపిటిసి వెంకటేష్

పారదర్శకంగా ఓటర్ల వెరిఫికేషన్

ప్రజాశక్తి - చీరాల

నిజమైన దొంగ ఓట్లనను తొలగించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొడుగుల గంగరాజు కోరారు. బిఎల్‌ఓలతో ఓట్ల వెరిఫికేషన్ పారదర్శకంగా చేయాలని కోరుతూ ఆర్డీవో సరోజినీకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఓటు హక్కు కలిగిన యువతీ, యువకులు చదువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లారని అన్నారు. తొందరపడి వారి ఓట్లను తొలగించవద్దని సూచించారు. పొట్ట కూటి కోసం కూలీపనుల కోసం దూర ప్రాంతాలకు అనేకమంది వెళ్తున్నారని అన్నారు. అలాంటి వారికి వారంలో ఒకరోజు కేటాయించి ఓట్ల వెరిఫికేషన్ చేయాలని కోరారు. రెవెన్యూ అధికారులు ఈ విధంగా సర్వే చేసినట్లయితే నిజమైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోకుండా ఉంటారని అన్నారు. గతంలో ఒక ప్రాంతంలో ఓటు మరో ప్రాంతంలో పోలింగ్ బూత్ ఉండటం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఓటర్ల జాబితాలోని అవకతవకలను వివరించారు. ఆయన వెంట టిడిపి నాయకులు పృథ్వీ వెంకటేశ్వరరావు, కర్ణ శ్రీనివాసరావు, చింతల అశోక్ ఉన్నారు.



ప్రసన్నాంజనేయస్వామికి పూజలు చేస్తున్న నూకసాని

బాలాజీ దంపతుల పూజలు

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండలో వెలిసిన శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు, మాజీ జడ్పీ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, సుధా మాధురి దంపతులు పెళ్లిరోజు సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందచేసి ఆలయ విశిష్టత వివరించారు. ఆలయ సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ పెద్దినేని శ్రీనివాసులు, రికార్డు అసిస్టెంట్ బాపట్ల బ్రాహ్మయ్య ఉన్నారు.

చంద్రమౌళి అంతిమయాత్ర

ప్రజాశక్తి - వేటపాలెం

సిపిఐ ఎంఎల్ సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రమౌళి(70) అంతిమయాత్ర సోమవారం నిర్వహించారు. ఆయన వయోభారంతో ఆదివారం సహజ మరణం పొందారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ నాయకులు పింజల భూషణం బాబు అధ్యక్షతన ఆనుమల్లిపేటలో సంస్కరణ సభ నిర్వహించారు. సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ ఆయన చేసిన ఉద్యమాలను కొనియాడారు. చేనేత ఉద్యమాల్లో పాల్గొనేవారని గుర్తు చేసుకున్నారు. నిరుపేదల పక్షపాతిగా పేరొందిన చంద్రమౌళి చీరాల, వేటపాలెం పరిసర ప్రాంతాల ప్రజలకు సుపరిచితులని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ నాయకులు డివిఎన్ స్వామి, ఎంఎస్ సాయి, లలిత కుమారి, సురేష్, రమేష్ పాల్గొన్నారు.

పర్యావరణంపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - అద్దంకి

పచ్చదనం, పరిశుభ్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని తహశీల్దారు జివి సుబ్బారెడ్డి అన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. అవగాహన లేనిక ఎన్నో ఏళ్లుగా పెంచిన పచ్చని చెట్లను నరుకు తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని చెట్లను కాపాడుకోవాలని అన్నారు. ఈ ర్యాలీలో హెచ్ఎం కె రవీంద్ర బాబు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

రేపల్లె : నులిపురుగుల మాత్రల పంపిణీని విజయవంతం చేయాలని తహసీల్దార్ డి మల్లికార్జునరావు అన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో నులిపురుగు నివారణ వాల్పోస్టర్ ఆవిష్కరించారు. విద్యాసంస్థలు, అంగనవాడీ కేంద్రాల్లో నులిపురుగులు, రక్తహీనత నివారణకు పంపిణీ చేస్తారని అన్నారు.

నేత వస్త్రాలకు చీరాల ప్రసిద్ధి

- చేనేత వస్త్రాలను ప్రజలు ధరించాలి
- సంక్షేమ పథకాలతో ప్రభుత్వ ప్రోత్సాహకం
- ఘనంగా చేనేత దినోత్సవం

ప్రజాశక్తి - చీరాల

జిల్లాలో చేనేత కార్మికులు అధికంగా ఉన్నారని, నేత వస్త్రాలకు చీరాల ప్రాచుర్యం పొందిందని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి హెచ్ శ్రీధర్ అన్నారు. ప్రజలంతా చేనేత వస్త్రాలు ధరించి చేనేతను ఆదరించాలని అన్నారు. 9వ జాతీయ చేనేత దినోత్సవాన్ని చేనేత, జౌళి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం చీరాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి గడియార స్తంభం వరకు చేనేత కార్మికులు ప్లకార్డులుతో ప్రదర్శన నిర్వహించారు. చేనేతలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం నేతన్న నేస్తాన్ని సమర్థంగా అమలుచేస్తుందని ఎంఎల్‌సి పోతుల సునీత అనినారు. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడిచిన నాలుగేళ్లలో రూ.4వేల కోట్లు నేతన్నల అభ్యున్నతికి ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, చేనేత సంక్షేమ అభివృద్ధి అధికారి రాజవర్ధన్, తహశీల్దార్ జె ప్రభాకరరావు, డిఓ సిహెచ్ ప్రశాంత్, జెడ్‌పిటిసి పద్మిని, జాతీయ చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షులు ఎ నారాయణ పాల్గొన్నారు.

సంతమాగులూరు : స్థానిక గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గ్రామంలో చేనేత వస్త్రాల వాడకంపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథ పాలకుడు బాదం విజయభాస్కరరెడ్డి, బిసి హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీలో ఇన్‌ఛార్జి కలెక్టర్ శ్రీధర్

నగరం : మండల కేంద్రంలోని శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో జాతీయ చేనేత దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత పరిశ్రమను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, వక్రత్వ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఐక్యు ఎసి కోఆర్డినేటర్ ఆర్ ప్రసన్నబాబు, హిస్టరీ అధ్యాపకులు చిలకా అనిల్ బాబు, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు మన్నెం శివయ్య, తెలుగు అధ్యాపకులు గోపికృష్ణ పాల్గొన్నారు.

రేపల్లె : జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇసుకపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షులు కౌతరపు నాంచార రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు జరిగింది. జాతీయ నాయకులు, చేనేత నాయకుల చిత్ర పటాలకు 17వ వార్డు కౌన్సిలర్ ఆకురాతి గంగమ్మ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలియ చేసినారు. ఈ కార్యక్రమంలో రేపల్లె చేనేత సహకార సంఘం అధ్యక్షుడు పట్టెం శ్రీనివాసరావు, మేనేజర్ శోభన్ బాబు చేనేత కార్మికులు, నాయకులు పాల్గొనటం జరిగినది.

భట్టిప్రోలు : క్షీణించి పోతున్న చేనేత వృత్తిని కాపాడుకొనేందుకు కార్మికులు ఐక్య పోరాటం చేయాలని చేనేత కార్మిక సంఘం నాయకులు జి బాలాజీ, ఎం సత్యనారాయణ కోరారు. చేనేత దినోత్సవ సందర్భంగా సోమవారం రైలుపేట సొసైటీ వద్ద నిరసన దీక్ష, ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు బట్టు నాగ మల్లెస్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



చేనేత రక్షణ దీక్షల్లో చేనేత కార్మికులు

ఆత్మహత్యకు అనుమతి ఇవ్వండి

కలెక్టర్‌కు మాజీ ఎంపిటిసి రూబేను వినతి

ప్రజాశక్తి - చీరాల

ఉద్యోగాల పేరుతో తమను మోసం చేసిన యాతం క్రాంతి, అతని అనుచరులపై చర్యలు తీసుకోని పక్షంలో తాను ఆత్మహత్య చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలంటూ వాడరేవుకు చెందిన మాజీ ఎంపిటిసి జాలే రూబేను కలెక్టర్ ను స్పందనలో అభ్యర్థించారు. రెండు ఏళ్ల క్రితం బ్యాక్‌లాగ్ పోస్టు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ చీరాలలో పలువురి వద్ద సుమారు రూ.70లక్షలకుపైగా అక్రమంగా వసూళ్లకు పాల్పడి, ఎస్సీ నిరుద్యోగ యువతను మోసం చేసిన అతనిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఫిర్యాదులో వాపోయారు. కనీసం పోలీసులు స్పందించడం లేదని పేర్కొన్నారు. ఈ విషయమై జూలై 31న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను కలిసి ఫిర్యాదు చేశామన్నారు. అతన్ని తక్షణమే అరెస్టు చేయాలని చీరాల డిఎస్పికి ఆదేశాలు ఇచ్చినప్పటికీ నేటికీ ఎటువంటి చర్యలు చేపట్టలేదని పేర్కొన్నారు. ఈపురుపాలెం పోలీసులు ఉద్దేశ్యపూర్వకంగా కేసుపై కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. తమ సమస్యను పరిష్కరించని పక్షంలో తాడేపల్లిలో సీఎం ఇంటి వద్దనే ఆత్మహత్య చేసుకుంటానని రూబేను తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

యజమానితో పని లేకుండా గుర్తింపు కార్డులివ్వాలి

ప్రజాశక్తి - పంగులూరు

భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు వ్యవసాయం చేస్తున్న కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డు ఇవ్వాలని కౌలు రైతు మహాసభ డిమాండ్ చేసింది. రుణాలు, నష్టపరిహారాలు, రైతు భరోసా, పంటల భీమా రాయితీలను కౌలు రైతులకు ఇవ్వాలని తీర్మానించారు. కౌలు రైతు సంఘం మహాసభలు సోమవారం నిర్వహించారు. సభలో సంఘం జిల్లా కార్యదర్శి ఎం హరిబాబు మాట్లాడారు. పెట్టుబడి సాయంగా ఇస్తున్న రూ.13,500లను రూ.25వేలకు పెంచి కౌలు రైతులకూ ఇవ్వాలని కోరారు. ఈ క్రాప్ బుకింగ్‌ను కౌలు రైతుల పేరుతో నమోదు చేసి రాయితీపై ఇస్తున్న విత్తనాలు, ఎరువులు, పురుగుమందులతో పాటు టార్బాల్ పట్టలు, తైవాన్ స్పేయర్‌లు, ఆయిల్ ఇంజన్లు, మినీ ట్రాక్టర్లు వంటివి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాయని వినోద్ బాబు మాట్లాడుతూ గిట్టుబాటు కాక, భూ యజమానులంతా వ్యవసాయాన్ని వదిలి పెట్టారని అన్నారు. ఆ భూముల్లోని కూలీలు 70శాతం మంది కౌలు వ్యవసాయంలోకి వచ్చారన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ కౌలు రైతులకు ఉపయోగపడే విధంగా కౌలు చట్టాన్ని చేయలేదని అన్నారు. అనంతరం కౌలు రైతు సంఘం మండల కమిటీ అధ్యక్షుడిగా మార్కు, కార్యదర్శిగా వేమూరి సునంద బాబుతో పాటు 11 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. తొలుత మిరియాల ప్రసాదు కౌలు రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, నాయకులు మల్లారెడ్డి పాల్గొన్నారు.



కౌలు రైతు మహాసభలో హరిబాబు

పోలీసుల వేధింపులు తాళలేక వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నిరంతరం పోలీసులు వచ్చి అక్రమ వసూళ్లకు పాల్పడటమే కాకా అక్రమ కేసులు బనాయిస్తున్నారని మనస్తాపానికి గురై పోలీసుల ఎదుట పురుగు మందు(గ్లామోక్సిన్) తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన సోమవారం భట్టిప్రోలు చోటుచేసుకుంది. భాదితుడు షేక్ అబ్దుల్ సత్తార్ గత 40ఏళ్లుగా పాత ఇనుప సామాను కొనుక్కుని అమ్ముకుంటు ఉంటానని తెలిపాడు. 3నెలల నుండి పోలీసులు నిరంతరం తన షాపుకు వచ్చి దొంగ సామాన్లు కొంటున్నావని, కేసులు పెడతామని బెదిరిస్తూ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సోమవారం పాత ఇనుప సామాను లారికి లోడ్ చేస్తుండగా పోలీసులు వచ్చి తనను ఎస్ఐ రమ్మన్నారని తెలిపారు. స్టేషన్లకు రావాలని బెదిరిస్తూ లోడ్ చేసే లారీని కూడా నిలిపి స్టేషన్‌కు తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తంచేశారు. తనపై అక్రమ కేసులు బనాయించటంతోపాటు రూ.80వేలకుపైగా లంచం ఇచ్చి బయటికి వచ్చానని అన్నారు. పాత ఇనుప సామాను గిట్టుబాటు కాకా అప్పుల పాలైన తనకు పోలీసుల వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డానని చెప్పాడు. అతని కుటుంబ సభ్యులు స్థానిక ప్రాథమిక వైద్యశాలకు తీసుకురాగా వైద్యులు పద్మజ ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు సిఫారసు చేశారు. ఇదిలావుండగా సత్తార్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయంపై ఎస్ఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ లోడ్ చేసే సమయంలో తమకు సమాచారం ఇవ్వమని చెప్పామని, ఎలాంటి సమాచారం లేకుండా లోడ్ చేస్తుండటంతో స్టేషన్‌కు పిలిచామన్నారు. ఈపాటికే మండలంలో అనేక గ్రామాలలో సైకిళ్ళు, మోటార్లు కొందరు దొంగిలించినట్లు కేసులు నమోదైనందువల్ల పిలిపించామే తప్ప ఎలాంటి వసూళ్ల చేయలేదన్నారు. పోలీసులే ఆత్మహత్యకు పురికొల్పారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తునుగుంట్ల సాయిబాబా అన్నారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పాత ఇనుము వ్యాపారి అబ్దుల్ సత్తార్ టిడిపి అభిమాని కాబట్టే వైసిపి నేతల మాటలు విని ఎస్ఐ బెదిరించి వ్యాపారాన్ని దెబ్బతీస్తున్నాడని ఆరోపించారు. సమావేశంలో కనపర్తి సుందరరావు, వై కరుణ శ్రీనివాసరావు, యడ్ల జయాశీలరావు, కుక్కల కటేశ్వరరావు, సిరాజుద్దీన్, బసవపున్నయ్య ఉన్నారు.



ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ వ్యాపారి

గోవా మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - చీరాల

గోవా నుండి మద్యం చీరాలకు తరలించడంపై సెబ్ సీఐ సోమయ్య సిబ్బందితో దాడులు చేశారు. ముందస్తుగా అందిన సమాచారంతో సోమవారం తెల్లవారుజామున పలు వాహనాలను తనిఖీలు చేశారు. దాడి వివరాలను సీఐ సోమయ్య మీడియాకు వెల్లడించారు. రామనగర్ సమీపంలో అనుమానంతో ఓ కారును తనిఖీచేశామన్నారు. 5సంచుల్లో గోవాకు చెందిన 115 (750) ఎంఎల్ మద్యం సీసాలు ఉన్నట్లు చెప్పారు. కారుతోపాటు మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. చీరాలకు చెందిన ప్రియాంక, శివ మరో ఇద్దరు వ్యక్తులు కలసి గోవా నుంచి వీటిని తెచ్చి ఇక్కడ అధిక రేట్లకు విక్రయిస్తున్నట్లు చెప్పారు. ఒక్కో సీసా ఖరీదు గోవాలో రూ.270 ఉంటే ఇక్కడ రెండు వంతులు అధిక లాభానికి అమ్ముతూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారని అన్నారు. గోవాలో వీటి ధర రూ. 31వేలు ఉండగా మన రాష్ట్రంలో రూ.1.10లక్షలు ఉంటుందని సీఐ చెప్పారు. ఈ కేసులో ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేశామని, మరో ఇద్దరు పరారీలో ఉన్నారని తెలిపారు.



గోవా మద్యం స్వాధీనం చేసుకున్న సిఐ

పిడిసిసి బ్యాంకు అభివృద్ధికి కృషి : మంత్రి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మరింతగా అభివృద్ధి చెందాలని, బ్యాంకు అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. స్థానిక బచ్చల బాలయ్య కళ్యాణ మండపంలో పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ వైఎంజప్రసాద్ రెడ్డి(బన్ని) పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. రాష్ట్ర మార్కెటింగ్ శాఖ ప్రభుత్వ సలహాదారులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి పిడిసిసి బ్యాంకు చైర్మన్ ప్రసాద్, పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకట రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గుర్తింపు ఇస్తారని, ఇందుకు పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి నిదర్శనమన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కుల, మతాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన


కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రతి ఒక్కరికి అందిస్తున్నారన్నారు. ఎంతో ఘన చరిత్ర ఉన్న పిడిసిసి బ్యాంకును కొత్త పాలకవర్గం మరింతగా అభివృద్ధి దిశగా 4000 కోట్ల మైలు రాయికి తీసుకెళ్లి రైతులకు అవసరమైన రుణాలు ఇవ్వాలని సూచించారు. జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి, సిఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర విజయవంతంలో వైఎం ప్రసాద్ రెడ్డి పాత్ర మరువలేనిదన్నారు. వారి కుటుంబం చేసిన సేవలను గుర్తించిన సిఎం జగన్ వైఎం ప్రసాద్ రెడ్డికి పిడిసిసి బ్యాంకు ఛైర్మన్, ఆయన భార్యకు కనిగిరి ఎఎంసి ఛైర్‌పర్సన్‌గా నియమించారన్నారు. ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు మాట్లాడుతూ వైఎం ప్రసాద్ రెడ్డి 2014, 2019 ఎన్నికలలో సిఎం జగన్ వెంట నడిచారన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ వైఎం ప్రసాద్ రెడ్డితో గత 40 ఏళ్ళుగా అనుబంధం ఉందని, కొత్త పాలకవర్గంపై సిఎం బరువైన బాధ్యతలు పెట్టారన్నారు. ఈ సమావేశంలో లీడ్ క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్, రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్, రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్ చింతల చెరువు సత్యనారాయణ రెడ్డి, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఒడా ఛైర్‌పర్సన్ సింగరాజు మీనా కుమారి, మాజీ ఎమ్మెల్యేలు కదిరి బాబూరావు, ఉడుముల శ్రీనివాసులు రెడ్డి, బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, డైరెక్టర్లు ఎ.శేఖర్ రెడ్డి, సయ్యద్ నూర్ అహ్మద్, బొమ్మిడి శివకుమారి, ఎం.బాలగురవయ్య, పెనుబోతు రంగారావు, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

విఆర్ఎల సమస్యలు పరిష్కరించండి

సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు వివేకానంద

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విఆర్ఎల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని విఆర్ఎల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు వివేకానంద డిమాండ్ చేశారు. పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రకాశం భవనం వద్ద రెండు రోజులు పాటు నిర్వహిస్తున్న దీక్షలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాలడుగు వివేకానంద మాట్లాడుతూ సిఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వేతనాలు పెంచి సమస్యలన్నీ తీరుస్తానని హామీ ఇచ్చారన్నారు. ఇంతవరకు విఆర్ఎల సమస్యలఫట్ల దష్టి సారించకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలు పెంచి ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్ధానాలను


మాట్లాడుతున్న పాలడుగు వివేకానంద

అమలు చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ దినేష్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, జివి.కొండారెడ్డి, కెవిపిఎస్ నాయకులు వి.మోజస్, విఆర్ఎల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.యాకోబు, సంఘ నాయకులు వరికూటి .శ్రీనివాసరావు, దానం, బ్రహ్మయ్య, ఎబినెజర్, స్వాములు, సాల్మన్, నయోమి, అనూరాధ, విజయ, విఆర్ఎలు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ వాహన వినియోగానికి ప్రాధాన్యత

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పర్యావరణ అనుకూల ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించ డానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. 'గో గ్రీన్' కార్యక్రమంలో భాగంగా నెడ్ క్యాప్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో బ్యాటరీతో నడిచే ద్విచక్ర వాహనాలు, కారుల ప్రదర్శనను సోమవారం కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ద్విచక్ర వాహనాన్ని, కారును స్వయంగా కలెక్టరే నడిపి వాటి పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెట్రోలు, డీజిల్ తో నడిచే ఇతర సంప్రదాయ వాహనాలతో పోలిస్తే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంతో శబ్ధ, వాయు కాలుష్యాన్ని నివారించవచ్చున్నారు. వివిధ శాఖలలో


ఎలక్రిక్ స్కూటర్‌ను నడుపుతున్న కలెక్టర్

కూడా పూర్తిగా ఎలక్ట్రిక్ ప్రభుత్వ వాహనాలనే వినియోగించాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నెడ్ క్యాప్ ద్వారా ఇఎంఐ పద్ధతిలో డీలర్ల నుంచి వీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఐదేళ్ల పాటు ఇఎంఐ చెల్లించిన తరువాత ఆయా వాహనాలు పూర్తిగా ఆ శాఖల సొంతమవుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నెడ్ క్యాప్ డిజిఎం హరినాథ్ బాబు, ఇతర అధికారులు, టాటా మోటార్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉమెన్ ఎంపవర్‌మెంట్‌పై అవగాహన

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో బాలికల క్రమశిక్షణ పెంపుదలపై అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల టి అండ్ పి రూప ఆకాశ్ మాట్లాడుతూ విద్యార్థినుల లక్ష్యం, సాఫల్యతకు క్రమశిక్షణ మాత్రమే ప్రామాణికమని చెప్పారు. తమ కెరియర్ గురించి కళాశాల ప్రథమ ఏడాది నుండే లక్ష్యం ఏర్పరచుకోవాలన్నారు. పట్టుదల, క్రమశిక్షణ తోనే విద్యార్థినులు తమ లక్ష్యాన్ని ఛేదించగలరని రూప ఆకాశ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ కన్వీనర్ వైష్ణవి, కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ జీవీకే మూర్తి, అడ్మిషన్స్ డైరెక్టర్ ఆర్ వీరాంజనేయులు, ఏఓ ఎం.రమణబాబు, కళాశాల మహిళా సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.




విద్యార్థులతో మాట్లాడుతున్న రూప ఆకాశ

చేనేత వస్త్రాలను ధరించాలి : కలెక్టర్


చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, మేయర్ సుజాత

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మన్నికకు, సంప్రదాయానికి ప్రతి రూపమైన చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరూ ధరించాలని కలెక్టర్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతతో కలిసి కలెక్టర్ సోమవారం ప్రారంభించారు. అనంతరం చేనేత వస్త్రాలను పరిశీలించారు. చేనేత వస్త్రాల నాణ్యత, వీటిని ధరించడంతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా చేపట్టిన ర్యాలీని కలెక్టర్, మేయర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బెంగాల్ విభజనకు నిరసనగా బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 1905 ఆగస్ట్ 7న విదేశీ వస్తు బహిష్కరణకు స్వాతంత్ర్య ఉద్యమ నాయకులు పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని ఆగస్ట్ 7న జాతీయ చేనేత దినోత్సవంగా జరుపుకోవడం 2015లో ప్రారంభ మైందన్నారు. దేశంలో వ్యవసాయరంగం తరువాత చేనేత రంగంలోనే అత్యధికంగా ఉపాధి లభిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో కనిగిరి, బేస్తవారిపేట, చీమకుర్తి, కొత్తపట్నం మండలంలోని ఈతముక్కల గ్రామాలలో చేనేతకారులు ఎక్కువగా ఉన్నారన్నారు. నాణ్యమైన లుంగీలు, చీరలు, డ్రస్ మెటీరియల్స్, టవల్స్, దుప్పట్లను తయారు చేస్తున్నట్లు తెలిపారు. జాకార్డ్ చీరలను కూడా తయారు చేసే విధంగా కార్మికులకు శిక్షణ ఇస్తామని కలెక్టర్ తెలిపారు. నేత కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈతముక్కల, కనిగిరి, బేస్తవారిపేటలో కామన్ ఫెసిలిటీ సెంటర్లను ఏర్పాటు చేసేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకున్నారన్నారు. ఈతముక్కలలో ఇప్పటికే నిర్మాణం పూర్తయిందని, త్వరలోనే దీన్ని ప్రారంభిస్తామన్నారు. చేనేతను లాభసాటిగా మార్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. చేనేత ఉత్పత్తులను ప్రమోట్ చేయడానికి కలెక్టరేట్‌లో శాశ్వత ప్రాతిపదికన ఓ స్టాల్‌ను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రకటించారు. ఒంగోలు మేయర్ మాట్లాడుతూ గంగాడ సుజాత మాట్లాడుతూ చేనేత రంగం ప్రాముఖ్యాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ నేతన్న నేస్తం, వైఎస్ఆర్. చేనేత పెన్షను కానుక పథకాల ద్వారా చేనేతకారుల ఆదుకుంటుందన్నారు. చేనేతరంగ గొప్పదనాన్ని భావితరాలకు తెలియజేయడంతో పాటు చేనేత వస్త్రాలను ధరించేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టైలర్ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ ఛైర్‌పర్సన్ షేక్ సుభాన్ బి, జౌళి శాఖ ఆర్‌డిడి భీమయ్య, సహాయ సంచాలకులు బి.ఉదయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


గడపగడపకూ కార్యక్రమంలో మంత్రి సురేష్

పేదల సంక్షేమమే ధ్యేయం : మంత్రి

ప్రజాశక్తి-త్రిపురాంతకం

పేదల సంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. మండల పరిధిలోని కేశినేనిపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, ఆయా ఇళ్లకు చేకూరిన లబ్ధిని వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తారీకున ఇంటి వద్దకే పింఛను అందించడంతో అవ్వా తాతలు, వికలాంగులు చిరునవ్వులు చిందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపిపి కోట్ల సుబ్బారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి, డిఎల్‌డిఒ సాయికుమార్, తహశీల్దారు కిరణ్, ఎంపిడిఒ సత్యనారాయణ, వైసిపి నాయకులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉప ఎన్నికలకు నోటిఫికేషన్

ప్రజాశక్తి-పిసిపల్లి

ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల అయినట్లు సహాయ జిల్లా ఎన్నికల అధికారి, పిసిపల్లి ఎంపిడిఓ కె.శ్రీనివాసరెడ్డి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. పెదఅలవలపాడు పంచాయతీలోని 1వ వార్డు, పెదఇర్లపాడు పంచాయితీలో 4వ వార్డు, గుంటుపల్లి పంచాయతీలో 3వ వార్డుకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 8వ తేది మంగళవారం ఉదయం 10:30గంటల నుండి సాయంత్రం 5గంటలలోపు నామినేషన్లు వేయాలన్నారు. 11వ తేదిన పరిశీలిస్తామన్నారు. 14వ తేదీన నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చునన్నారు. ఉప ఎన్నికలు 19వ తేది ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతాయన్నారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు లెక్కింపు జరిపి గెలుపొందిన అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు. అనివార్య కారణాల వల్ల రీ పోలింగ్ జరపాల్సి వస్తే 20వ తేది జరుపుతాయని తెలిపారు. కావున అర్హత కలిగి ఆసక్తి గల అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేయవచ్చునన్నారు.

చిన్న దోర్నాలలో డీప్ బోర్ ఏర్పాటు

పెద్దదోర్నాల : పెద్దదోర్నాల మండలం చిన్న దోర్నాల గ్రామంలో జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సొసైటీ మార్కాపురం ఆధ్వర్యంలో సోమవారం డీప్‌బోర్ వేయించారు. జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ బిషప్ రెవ డాక్టర్ గుర్రం శేఖర్‌కు చిన్న దోర్నాల గ్రామంలోని 200 కుటుంబాలు నీటికొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. దీనికి స్పందించిన ఆయన రూ.2 లక్షలు వెచ్చించి డీప్ బోర్ వేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ గిద్దలూరు సునీత, జెఎల్‌యమ్ సొసైటీ ఫీల్డ్ సూపర్ వైజర్స్ సింగా ఏసన్న, బుట్టి దిలీప్ కుమార్, ఫీల్డ్ వర్కర్స్ జేమ్స్, సురేష్, డేవిడ్ రాజు, సింగా యేసుదానం, ప్రేమన్న, పాస్టర్ బొప్పూరి ప్రభుదాసు పాల్గొన్నారు.

జిల్లా షూటింగ్‌బాల్ టీమ్‌కు ఎంపిక

పిసిపల్లి: ప్రకాశం జిల్లా షూటింగ్ బాల్ ఆధ్వర్యంలో జమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జూనియర్ బాల, బాలికల షూటింగ్‌బాల్‌లో తమ విద్యార్థులు కర్నాటి చంద్రదశేఖర్‌రెడ్డి, వడ్డేపల్లి మదన్‌కుమార్‌లు ప్రకాశం జిల్లా టీమ్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు, శిక్షణ ఇచ్చిన పిడి సుజాతకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు జి.నరసింహారెడ్డి, పోతులూరయ్యలు అభినందనలు తెలిపారు.


గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మద్దిశెట్టి

సంక్షేమానికి పెద్దపీట : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-దరిశి

వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమాభివృద్ధికి పెద్దపీట వేసినట్లు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. సోమవారం దరిశి నగరపంచాయితీలోని 17వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రతి ఇంటికి అందుతున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అర్హులైన పేదలందరికి పార్టీలకు, కుల మతాలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు పెద్దఎత్తున అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అక్కడక్కడ రేషన్‌కార్డులు, పెన్షన్లు, త్రాగునీరు వంటి సమస్యలు వచ్చాయి. పెన్షన్లు, రేషన్‌కార్డులకు సాంకేతిక లోపంను పరిష్కరించుకుంటే వస్తాయన్నారు. దరిశి రూ. 121 కోట్లు త్రాగునీటికోసం విడుదల అయ్యాయని త్వరలో ఇంటింటికి నీటికొళాయి ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనరు వెన్నపూస వెంకటరెడ్డి, కార్పోరేషన్ డైరెక్టరు కుమ్మిత అంజిరెడ్డి, నాయకులు హరీష్, మిల్లరు బుజ్జి, మజ్నువలి, రెహమాన్, అచ్చయ్య, కమీషనరు మహేష్, సచివాలయ ఉద్యోగులు, వాలంటరీలు పాల్గొన్నారు.

జెవివి నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి -అర్ధవీడు

గిద్దలూరు పట్టణంలోని రాజు పారామెడికల్ కళాశాలలో జెవివి రాష్ట్ర నాయకుడు పి. స్వరూపారెడ్డి ఆధ్వర్యంలో జెవివి డివిజన్ స్థాయి మహాసభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెవివి కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మామిళ్ల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అటుకరా చిన్న మల్లికార్జునరావు, కోశాధికారిగా మామిళ్ల కేసిరెడ్డి, సహాయ కార్యదర్శిగా దాసరి నరసయ్య, హెల్త్ కన్వీనర్‌గా బాబూరావు, చెకుముకి టాలెంట్ టెస్ట్ కన్వీనర్ గురవయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మామిళ్ల తిరుపతిరెడి, కోశాధికారి మామిళ్ళ కేశిరెడ్డి మాట్లాడుతూ సైన్స్‌ను ప్రజలలోకి విస్తారంగా తీసుకెళ్లి శాస్త్రీయ సమాజాన్ని నిర్మించాలన్నారు. శాస్త్రీయ సమాజ నిర్మాణం లక్ష్యంగా ఏర్పడిన జన విజ్ఞాన వేదిక గత 35 సంవత్సరాలుగా మూఢనమ్మకాలను నిరోధించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్ధవీడు గ్రంథ పాలకుడు కె. శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆర్‌డిటి ఆధ్వర్యంలో గర్ల్స్ అథ్లెటిక్స్ గేమ్స్ నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బాలికలకు క్రీడల్లో ఉన్న నైపుణ్యతను వెలికితీయడానికి ఆర్డీటీ స్పోర్ట్స్ ఏర్పాటు చేశారు. 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, రిలే 400 మీటర్లు, లాంగ్ జంప్, షార్ట్ పుట్ ఆటలు నిర్వహించారు. ఈఆటలను ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ పుష్పలత, దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలలో చెర్లోపల్లి, రామచంద్రకోట, తిమ్మాపురం, సానికవరం, ఐనముక్కల పాఠశాలలకు చెందిన బాలికలు పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ సిబ్బంది, పాఠశాలల పిఇటిలు పాల్గొన్నారు.

నేడు రౌండ్‌టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-కనిగిరి

అసైన్ సవరణ చట్టం పేదలపై ప్రభావం అనే అంశంపై నేడు ఉదయం 10గంటలకు స్థానిక సుందరయ్య భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏపి వ్యవసాయకార్మిక సంఘం జిల్లా నాయకులు బడుగు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. సమావేశంలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

గిద్దలూరు అస్లెంబి టిక్కెట్‌కు

వైసిపిలో పోటా పోటీ

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

వచ్చే ఎన్నికల్లో గిద్దలూరు అస్లెంబీ నియోజక వర్గం నుంచి పోటీ చేసేందుకు వైసిపి తరపున పలువురు పోటీపడుతున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే అన్నా రాంబాబు 2024 ఎన్నికల్లో టిక్కెట్ మళ్లి తనకే దక్కుతుందన్న ధీమాలో ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి తనయుడు ప్రవీణ్ కుమార్‌రెడ్డి గత ఐదు నెలలుగా నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి నవరత్నాలు పథకం గురించి ప్రజలకు వివరిస్తున్నారు. రాబోవు ఎన్నికల్లో గిద్దలూరు టిక్కెట్ తనకే దక్కుతుందని చెబుతున్నారు. కొమరోలు మండలానికి చెందిన వైసిపి నాయకులు కామూరి రమణారెడ్డి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డితో సంప్రదింపులు జరుపుతూ గిద్దలూరు ఎమ్మెల్యే టిక్కెట్ కోసం కసరత్తు చేస్తున్నాడు. బేస్తవారిపేట మండలం పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన గిద్దలూరు బ్రహ్మానందరెడ్డి హాస్పిటల్ అధినేత డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి కూడా వచ్చే ఎన్నికల్లో తాను వైసీపీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నట్లు చెబుతున్నాడు. గిద్దలూరు మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి తాను ఎమ్మెల్యే టిక్కెట్ కోసం పోటీలో ఉన్నట్లు నెల క్రితం ప్రకటించారు. కంభంకు చెందిన ఇరిగేషన్ డిఇఇ, వెంకటేశ్వర కన్స్ట్రక్షన్ అధినేత చేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి కూడా ఎమ్మెల్యే టిక్కెట్ కోసం పోటీ పడుతున్నాడు. గిద్దలూరుకు చెందిన వైసిపి నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి, ఎన్‌ఆర్‌ఐ ఐవి. రెడ్డి ఎమ్మెల్యే టిక్కెట్ కోసం రేసులో ఉన్నారు. ఎమ్మెల్యే టిక్కెట్ ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే టిక్కెట్ కోసం ఒకే పార్టీకి వారు అధిక సంఖ్యలో పోటీ పడటం పెద్ద చర్చగా మారింది. మరి అధిష్టానం ఎవరికి టిక్కెట్ కేటాయిస్తుందో చూడాల్సి ఉంది మరి.


అన్నా రాంబాబు


ఐ.వి.రెడ్డి


పిడతల రాంభూపాల్

ఆర్‌బికెలతో రైతులకు ప్రయోజనం : డిఇఇ

ప్రజాశక్తి-టంగుటూరు

గ్రామీణ ప్రాంత రైతు సోదరులకు క్షేత్రస్థాయిలోనే వారికి అన్ని విధాల భరోసానిచ్చేవే రైతు భరోసా కేంద్రాలు అని పంచాయతీరాజ్ డీఈఈ రవిబాబు అన్నారు. సోమవారం మండలంలోని కందులూరు గ్రామంలో ప్రభుత్వ భవనాల నిర్మాణాలలో భాగంగా రైతు భరోసా కేంద్రం స్లాబు కార్యక్రమానికి భూమి పూజ చేసి నిర్మాణాల నాణ్యతను ఆయన పరిశీలించారు. సోమవారం మండలంలోని కందులూరు గ్రామంలో రైతు భరోసా కేంద్రాల నిర్మాణంలో భాగంగా స్లాబు కార్యక్రమానికి పలువురు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పసుమర్తి ఈశ్వరమ్మ, వైసీపీ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రామరాజు తదితరులు మాట్లాడారు. రైతు భరోసా కేంద్రాలను నాణ్యతగా నిర్మించాలని అధికారులకు వారు సూచించారు. కందులూరు గ్రామంలో ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు అన్ని విధాలా సహకరిస్తున్న కొండపి వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబుకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈశ్వరమ్మ, గ్రామ నాయకులు ఉప్పలపాటి రామరాజు, మన్నం వెంకయ్య, పంచాయతీరాజ్ ఏఈ కోట శ్రీహరి, సహాయకులు గోపి, గ్రామ నాయకులు ఉప్పలపాటి సత్యనారాయణరాజు, రామిశెట్టి దాసయ్య, భాస్కరరాజు, వెంకట నరసరాజు, పసుమర్తి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వ భవనాల నిర్మాణాలను పంచాయతీరాజ్ డీఈఈ రవిబాబు

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి నాగులుప్పలపాడు

మండల పరిధిలోని తక్కెళ్ళపాడులో ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. కాకర్ల వెంకటేశ్వరరావు సహకారంతో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు రామాంజనేయులు, రాణి కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు 270 మందికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ, గ్రామస్తులు, కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'కండ్లకలక' ప్రాణాంతకం కాదు

ప్రజాశక్తి-దరిశి

కళ్లకలక ప్రాణాంతకమైన వ్యాధి కాదని, ఇటీవల కురిసిన వర్షాలకు, వరదలు కారణంగా అనేక రాష్ట్రాలలో ఈ వ్యాధి పుట్టుకొచ్చిందని స్థానిక జమాల్ హాస్పిటల్ వైద్యులు ఎస్‌ఎం బాషా ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వ్యాధి ఢిల్లీ, పశ్చిమబెంగాల్, హర్యానా వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉందని, మన రాష్ట్రంలో కూడా వ్యాపించిందని తగు చర్యలు తీసుకుంటే తగ్గుతుందన్నారు.

10న మండల సమావేశం

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పోరెడ్డి అరుణ అధ్యక్షతన ఈనెల 10న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కార్యాలయ పరిపాలన అధికారి సరోజిని దేవి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అన్నిశాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు విధిగా హాజరు కావాలన్నారు.

గద్దర్‌కు మంత్రి సురేష్ నివాళి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ప్రముఖ గాన గేయ రచయిత, ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ నివాళు లర్పించారు. స్థానిక సంతపేటలోని తన క్యాంపు కార్యాలయంలో గద్దర్ చిత్రపటానికి మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాటాల ఉద్యమకారుడు గద్దర్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని పేర్కొన్నారు. తన పాట, మాట ద్వారా సమాజాన్ని చైతన్యం చేయడంలో గద్దర్ పాత్ర మరువలేనిదని చెప్పారు. నివాళులర్పించిన వారిలో జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, చీమకుర్తి జడ్‌పిటిసి వేమా శ్రీను, వైసిపి నాయకులు బైరెడ్డి అరుణ, ఉన్నారు.


నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్

కమిషనర్ స్పందనకు 15 అర్జీలు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు స్పందన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ సమస్యలపై కమిషనర్‌కు 15 అర్జీలు అందాయి. వాటిని నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సంబంధిత విభాగాల అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి నగరపాలక సంస్థ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.


అర్జీలు తీసుకుంటున్న కమీషనర్

విద్యార్థులకు అవగాహన

టంగుటూరు : విద్యార్థినీ, విద్యార్థులు చదువుతోపాటు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని టంగుటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు పండితులు రామారావు అన్నారు. శాఖా గ్రంథాలయంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి నుండి చేతితో దారము తీసి రాట్నంపై ఉండలుగా చుట్టి మగ్గంతో వస్త్రాలను నేసే చేనేతల శ్రమ గురించి విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు గుమ్మడి వర్ధనరాజు, ఆయుర్వేద వైద్యులు ప్రియాంక, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కనిగిరి ప్రాంత రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలి

○ మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు

ప్రజాశక్తి-కనిగిరి

పిడిసిసి చైర్మన్‌గా కనిగిరికి చెందిన వైఎం ప్రసాద్‌రెడ్డి ఒంగోలులో సోమవారం ప్రమాణస్వీకారం చేయగా కార్యక్రమానికి కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, హెచ్‌ఎంపాడు జడ్పీటీసీ దద్దాల నారాయణ, వైసీపీ నాయకులు దాదిరెడ్డి మాలకొండారెడ్డి తదితరులు హాజరై చైర్మన్ ప్రసాద్‌రెడ్డిని సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు చైర్మన్ ప్రసాద్‌రెడ్డిని రుణాల మంజూరులో కనిగిరి ప్రాంతానికి చెందిన రైతులకు ప్రాధాన్యత కల్పించాలని వెనుకబడిన కనిగిరి ప్రాంత అభివృద్ధికి కృషిచేయాలని కోరారు.


పిడిసిసి చైర్మన్ ప్రసాద్‌రెడ్డిని అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే కదిరి

ప్రజాశక్తి 7
మంగళవారం 08 ఆగష్టు 2023

ప్రజా గాయకుడు గద్దర్‌తో బాపట్లకు అనుబంధం

ప్రజాశక్తి - బాపట్ల

ప్రజా గాయకులు గద్దర్‌కు బాపట్ల జిల్లాతో అవినాభావ సంబంధం ఉంది. గద్దర్ రచించిన దళిత ఉద్యమ పాటలకు బాపట్ల జిల్లానే ఊపిరి పోసింది. బాపట్ల జిల్లాకు గద్దర్ ఎన్నో సందర్భాల్లో విచ్చేశారు. అనేక దళిత ఉద్యమాలకు నాయకత్వం వహించారు. గద్దర్ మృతికి సోమవారం బహుజన కెరటాలు పత్రిక సంపాదకులు పల్నాటి శ్రీరాములు, వివిధ ప్రజాసంఘాల నాయకులు నివాళు లర్పించారు. దళిత పులులమ్మ అంటూ కారంచేడు మారణకాండపై అద్భుత గేయాన్ని గద్దర్ రచించారు. 1985లో బాపట్ల జిల్లా కారంచేడులో జరిగిన మారణకాండ తర్వాత ఉధృతంగా ఊపందుకున్న దళిత ఉద్యమంలో గద్దర్ కీలకమైన పాత్ర పోషించారు. జిల్లాలోని కారంచేడు, చీరాల, బాపట్ల, రేపల్లె, పర్చూరు ప్రాంతాల్లో అనేక సందర్భాల్లో గద్దర్ పాల్గొన్నారు. 1991 చుండూరు మారణకాండ తర్వాత మరోసారి జిల్లాలో గద్దర్ గళం విప్పారు. అక్కడి బాధితులను ఓదారుస్తూ కన్నీటి పర్యంతమవుతూనే తన గళాన్ని సవరించుకుంటూ పాటలను అందించారు. దళితులపై జరిగిన మారణకాండకు సంబంధించి రెండు ప్రధాన సంఘటనలు కారంచేడు, చుండూరులోనే చోటుచేసుకున్న నేపథ్యంలో గద్దర్ కలం దళిత ఉద్యమాలపై పరుగులు పెట్టింది. జనంతో కలసి వాళ్ల ఆవేదనను తన పాటల ద్వారా


బాపట్ల సభలో మాట్లాడుతున్న గద్దర్ (ఫైల్‌ఫోటో)

ఆవిష్కృతం చేయటంలో తుది శ్వాస వరకు గద్దర్ పోరాటం చేస్తూనే కన్నుమూశారని పలువురు పేర్కొన్నారు. బాపట్ల ఎన్జీవో హెూంలో జరిగిన అనేక జననాట్యమండలి కార్యక్రమాల్లో గద్దర్ పాల్గొన్నారు. బాపట్లకు చెందిన పల్నాటి శ్రీరాములు సంపాదక సారథ్యంలో బహుజన కెరటాలు దశాబ్ది సంచికను గద్దర్ ఆవిష్కరించిన సందర్భాన్ని పల్నాటి శ్రీరాములు గుర్తు చేసుకున్నారు.

చిన్నగంజాం : ప్రజా ఉద్యమ గర్జన గద్దర్ గళమని పలువురు ప్రజాసంఘాల నాయకులు అన్నారు. గద్దర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. స్థానిక అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. గద్దర్ మృతి కళా రంగానికి తీరని లోటని అన్నారు. పీడిత ప్రజానీకాన్ని కదిలించిన ప్రజాయుద్ధ నౌకగా అభివర్ణించారు. కార్యక్రమంలో జి ప్రతాప్ కుమార్, షేక్ జిలాని, యాకోబు, అనీల్, కృష్ణ, జక్రయ్య, పుల్లారావు పాల్గొన్నారు.

చీరాల : కారంచేడు మృతవీరుల రుధిరక్షేత్రం వద్ద సోమవారం గద్దర్‌కు ఘన నివాళి అర్పించారు. పలువురు మాట్లాడుతూ లక్షలాది మందిని కలంతో, గళంతో కదిలించిన ప్రజా యుద్ధనౌక గద్దర్ గొంతు మూగబోయిందని అన్నారు. కారంచేడు దళిత ఉద్యమంలో తన గళాన్ని గట్టిగా వినిపించి ఎంతో మంది జనంగాన్ని కదిలించాడని అన్నారు. గద్దరన్న లేని లోటు తీర్చలేనిదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు దుడ్డు భాస్కరరావు, గొర్రెపాటి రవికుమార్, బుడంగుంట్ల లక్ష్మీ నర్సయ్య, సుబ్బారావు, ఏసుపాదం, దేవదానం, చైతన్య, వంశీ, దినేష్, నాగరాజు, ప్రభాకర్, వీరయ్య, పోలయ్య, శాంసన్, సింగయ్య, జోషి, క్రాంతి పాల్గొన్నారు.


విజయనగరకాలనీలో సంతాపం ప్రటిస్తున్న నాయకులు


అవార్డులు అందుకుంటున్న ప్రతినిధులు

లయన్స్ క్లబ్‌కు అవార్డుల పంట

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల లయన్స్ క్లబ్ జోన్ ఉత్తమ చైర్మన్‌లకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి కె మన్మధరావు అవార్డులు ప్రదానం చేశారు. పూర్వ గుంటూరు జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ కె విజయచంద్ అధ్యక్షతన సోమవారం జరిగిన కార్యక్రమంలో 2021 -22 లయన్స్ క్లబ్ ఉత్తమ జోన్ చైర్మన్‌గా గోపాళం రఘుపతిరావు, 2022-23 ఉత్తమ అధ్యక్షులుగా అలపర్తి శ్రీనివాస రావుకు అవార్డులు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు యండ మూరి ఉషారాణి, గణేశుల శివరామ కృష్ణ, దండే యజ్ఞనారాయణ, వక్కలగడ్డ వెంకట శ్రీనివాసరావు, ఎస్ సుబ్బారావు, డాక్టర్ శివనాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి

ప్రజాశక్తి - చీరాల

ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వైఏ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని స్కిల్ హబ్ సెంటర్‌లో అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్, హెల్పర్ ఎలక్ట్రిషియన్ కోర్సుల శిక్షణకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ రమణమ్మ తెలిపారు. 3నెలలపాటు శిక్షణ కొనసాగు తుందని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 నుంచి 35 సంవత్సరాల లోపు విద్యార్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 10లోపు 79814 43777, 98665 37945ఫోన్ నెంబర్లలో సంప్రదించి పేర్లను ముందుగా నమోదుచేసుకోవాలని తెలిపారు.

నులిపురుగుల మాత్రలు అందజేత

బల్లికురవ రూరల్ : నులి పురుగుల నివారణ మందులను మండల వైద్యాధికారి భారతి, ఎంపీడీవో సిహెచ్ కృష్ణ హెచ్‌ఎంలు, ఎఎన్‌ఎంలకు 8వేల మాత్రలు అందజేశారు. ఎంఇఒ రమేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కంటైనర్ డ్రైవర్ మృతి

రెండోడ్రైవర్ అప్రమత్తతో తప్పిన పెనుప్రమాదం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్


లారీలో మృతి చెందిన డ్రైవర్

జాతీయ రహదారిపై కంటైనర్ లారీ నడుపు తున్న డ్రైవర్ ఒక్కసారిగా స్టీరింగ్‌పై వాలిపోయి మృతి చెందిన ఘటన మార్టూరు సమీపంలోని రాజుపాలెం యలవర్తి కోల్డ్ స్టోరేజీ వద్ద సోమవారం జరిగింది. ఎస్ఐ కోడూరి కమలాకర్ తెలిపిన ప్రకారం తమిళనాడు నమ్మక్కల్ పట్టణానికి చెందిన బాలసుబ్రమణియన్ సెంగోడన్ (54) చెన్నై నుండి కంటైనర్ లారీలో ఎలక్ట్రానిక్ పరికరాలతో విజయవాడకు వెళుతున్నాడు. లారీ రాజుపాలెం దాటిన తర్వాత లారీ నడుపుతున్న డ్రైవర్ మృతిచెందాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతేదహాన్ని హాస్పిటల్‌కు తరలించారు. కంటైనర్ లారీని వేగంతో నడుపుతున్న డ్రైవర్ స్టీరింగ్‌పై కుప్పకూలి మృతిచెందడంతో జాతీయ రహదారిపై లారీ ఒక్క సారిగా అదుపు తప్పాడాన్ని గమనించిన అదేలారీలోని చెన్నైకి చెందిన రెండోడ్రైవర్ అప్రమత్తమయ్యాడు. లారీకి ఎమర్జెన్సీ బ్రేక్ వేసి ఒక ప్రక్కకు మళ్లించడంతో పెను ప్రమాదం తప్పింది. లేకుంటే లారీ డివైడర్‌ని దాటి ఎదురు వాహనాలను డీ కొట్టి ఉండేదని స్థానికులు తెలిపారు.

స్మశాన వాటిక స్థలాన్ని కాపాడండి

ప్రజాశక్తి - అద్దంకి


తహశీల్దారుకు అర్జీఇస్తున్న గ్రామస్తులు

పట్టణములోని ఉత్తర అద్దంకి దామా వారిపాలెంలోని హిందూ స్మశానంకు కేటాయించిన స్థలం ఆక్రమణకు గురవుతుంది. కొంత స్మశాన స్థలాన్ని అధికార పార్టీ నాయకుల అండతో అక్రమ నిర్మాణాలు చేపట్టారు. అక్రమార్కులు గుంటలు తీశారని, ఆ ప్రక్రియను నిలుపదల చేయాలని గ్రామానికి చెందిన ప్రజలు సంతకాలను సేకరించి తహసిల్దార్ జివి సుబ్బారెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఉత్తర అద్దంకి దామావారిపాలెంలో స్మశానానికి కొంత స్థలాన్ని 20సంవత్సర క్రితం మంజూరు చేశారని అన్నారు. అయితే అప్పటి బాపట్ల యంపి శ్రీరాం మాల్యాద్రి తన యంపి నిధులకు తోడు దాతలు, గ్రామస్తులు ఆర్థిక సహకారంతో అభివృద్ధి చేశారని అన్నారు. అయితే మరణించిన వారి దహన సంస్కారాలు తీసుకెళ్లే టప్పుడు దింపుడు కల్లంకు కొంత స్థలాన్ని వదిలారు. కొందరు అధికార పార్టీ నాయకుల అండతో బెజవాడ రామయ్య భార్య వారి కుటుంబ సభ్యులు ఆ స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణాలు జరిపేందుకు యత్నిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. వారినీ కట్టడి చేయాలని కోరారు. కార్యక్రమంలో పారా కోటేశ్వరరావు, హనుమంతరావు, దామావారిపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం

ప్రజాశక్తి - బాపట్ల

జిల్లాలో గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ఎస్ విజయమ్మ వైద్యాధికారులకు సూచించారు. వైద్యాధి .కారుల సమావేశం సోమవారం నిర్వహించారు. జిల్లాలో 12 ప్రభుత్వ, 57ప్రైయివేటు కలిపి మొత్తం 69స్కాన్ సెంటర్లు వున్నాయని అన్నారు. ప్రతి స్కాన్ సెంటర్ ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేయించకోవాలన్నారు. 5ఏళ్ళకు ఒకసారి రెన్యువల్ చేయించుకోవాలని చెప్పారు. ఆల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్ కొన్నా, అమ్మినా, మిషన్ పని చేయకపోయినా తమకు తెలియజేయాలన్నారు. కాక్రమంలో డిఐఓ టి వెంకటేశ్వర్లు, డిఎల్ఓ సివి రమాదేవి, డిపిఎంఓ రోహణీ, రత్నశ్రీ, సౌజన్య, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రసూల్, శాంతి వైష్ణవి, ప్రసాద్, అరుణ పాల్గొన్నారు.

డాక్టర్ పాలేటి హయాంలో చీరాల అభివృద్ధి

ప్రజాశక్తి - చీరాల

మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు చీరాల ఎంఎల్‌ఎగా పనిచేసిన పదేళ్లలో చీరాల ఎంతో అభివృద్ధి చెందినదని ఆయన అనుచరులు పేర్కొన్నారు. పట్టణంలోని పువ్వాడవారి వీధిలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఫైర్ ఆఫీస్ గేట్ వద్ద రైల్వే అండర్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టి పువ్వాడవారివీధి, కోట్లబజారు, ముంతవారి సెంటర్, హైస్కూల్ రోడ్డులో నీళ్లు నిలవకుండా చేశారని అన్నారు. అంతర్గత రోడ్లు, డ్రైను , వాటర్ పైప్ లైన్ నిర్మాణం చేపట్టారని అన్నారు. తామంతా డాక్టర్ పాలేటి వెంటే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి బాబురావు, చీమకుర్తి బాలకృష్ణ, పువ్వాడ కేశవరావు, విష్ణువర్ధనరావు, బదరీ, రాజేష్, రమేష్, మధు, నరసింహ, చిన్న శ్రీను పాల్గొన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి- కారంచేడు

తిమిడితపాడులో సోమవారం తెల్లవారు జామున రెండు వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న 200 బస్తాల రేషన్ బియ్యాన్ని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఒక లారీలో 90బస్తాలు, మరొక లారీలో 110బస్తాల రేషన్ బియ్యం ఉన్నట్లుగా విజిలెన్స్ అధికారులు గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్లు కట్ట ఆనంద్ కుమార్, వెంకట్రావు, సురేష్ అనే ముగ్గురు వ్యక్తులను కారంచేడు పోలీస్ స్టేషన్లో అప్పగించారు. బియ్యంకు సంబంధించిన సమాచారం చెప్పడం లేదని విజిలెన్స్ అధికారులు చెప్తున్నారు. ఈ దాడులలో విజిలెన్స్ అధికారులు శరత్, ఓంకార్ తోపాటు బాపట్ల, వేమూరు సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్లు, పర్చూరు ఎఫ్ఐ ఉన్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని పర్చూరులోని ఓ రైస్ మిల్లులో భద్రపరిచినట్లు తెలిపారు.

సామూహిక సీమంతాలు

ప్రజాశక్తి - వేటపాలెం

పండంటి బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే ముర్రుపాలను తాగించాలని ఏ సిడిపిఓ సుచిత్ర తెలిపారు. తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా రోటరీ కమ్యూనిటీ హాల్లో 32మంది గర్భిణీలకు సామూహిక సీమంతాలు ఐసిడిఎస్ సూపర్వైజర్ సజ్జా పుష్పవల్లి చేశారు. పౌష్టికాహారం ప్రాధాన్యత వివరించారు. సభకు బట్ట మోహనరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి ఏవి సురేష్, రోటరీ చార్టర్ ప్రెసిడెంట్ గొల్లపూడి సీతారాం, పూర్వపు అధ్యక్షులు ప్రతి వెంకట సుబ్బారావు, కారంచేటి శివరామకృష్ణ, కొత్త వాసు, నున్న నాగేంద్రరావు, కారంచేటి స్వర్ణలత, విమల పాల్గొన్నారు.

సోలార్ పవర్ బాక్స్ చోరీ

ప్రజాశక్తి - పంగులూరు

గ్రామంలోని కోటపాడు డొంక రోడ్డు ప్రక్కన ఉన్న రావూరి ఆంజనేయులు అనే రైతు పొలములోని సోలార్ పంపు పవర్ బాక్స్ ను గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి దొంగిలించినట్లు రైతు రావూరి ఆంజనేయులు సోమవారం తెలిపాడు. 3రోజుల క్రితం పవర్ బాక్స్ రిపేరుకు వస్తే మెకానిక్‌ని పిలిపించి పాత పవర్ బాక్స్ స్థానములో రూ.9వేల విలువైన కొత్త పవర్ బాక్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపాడు. సోమవారం ఉదయం మిరపనారు మడులను తడిపేందుకు వెళ్ళి చూస్తే పవర్ బాక్స్ లేదని తెలిపారు. అపహరణకు గురైనట్లు గుర్తించారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

బోధనోపకరణాల పంపిణీ

ప్రజాశక్తి - సంతమాగులూరు

రొటీరియన్ పూర్వ అసిస్టెంట్ గవర్నర్ నర్రా శ్రీలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో సేవా కార్యక్రమాలు చేయడం హర్షించదగ్గ విషయమని ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు అన్నారు. సింగరకొండ, అద్దంకి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.5వేల విలువైన రాత పుస్తకాలు, ఎగ్జామ్ పాడ్స్, పెన్నులు, జామెంట్రీ బాక్సులు, పుట్టం రాజు శ్రీరామచంద్రమూర్తి మాస్టారు తయారు చేసిన బోధనోపకరణాలను విద్యార్థులకు బహుకరించారు. కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ మురళీకృష్ణ, సెక్రటరీ చప్పిడి వీరయ్య, ఎంఈఓ2 దినేష్ కుమార్, రోటరీ సభ్యులు శ్రీ విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, పుట్టం రాజు శ్రీరామచంద్రమూర్తి, మల్లాది శ్రీనివాసరావు, తమ్మన శ్రీనివాసరావు, విద్యా కమిటీ చైర్మన్ వెంకటరెడ్డి, యుటిఎఫ్, ఏపీటీఎఫ్ నాయకులు వలి ఖాన్, శేఖర్, పరిటాల నారాయణ పాల్గొన్నారు.

వ్యవసాయ సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

జిల్లా పరిధిలోని అద్దంకి, పర్చూరు, చీరాల, వేమూరు, రేపల్లే నియోజకవర్గాల పరిధిలోని డాక్టర్ వైయస్సార్ అగ్రి టెస్ట్ లాబ్‌లలో పనిచేస్తున్న ఏవో, ఏఈఓలకు శిక్షణ కార్యక్రమాన్ని బాపట్ల వ్యవసాయ శాఖ అగ్రీ లాబ్‌లో సోమవారం ప్రారంభించారు. శిక్షణలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ సత్తార్ మాట్లాడారు. భూ సార పరీక్షలకు అగ్రిటెక్ ల్యాబ్‌లను సద్వినియోగం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్ డీడీఏ విజయ నిర్మల, బాపట్ల ఇంఛార్జి సహాయ సంచాలకులు ఎఫ్రాయిము, రేపల్లె ఏడీఏ షేక్ అక్తర్ హుసేన్, బాపట్ల వ్యవ సాయ అధికారి చంద్ర శేకర్ పాల్గొన్నారు.

దేవాలయంలో చోరీ

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

ఆదివారం అర్ధ రాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలు అంబడిపూడి అంకమ్మతల్లి గుడి తాళ్ళులు పగలుకొట్టి, హుండీలోని సుమారు రూ.10వేల నగదు దొంగలించారు. దేవాలయంలో పూజ చేసేందుకు సోమవారం వచ్చిన పూజారికి గుడి తలుపుల తాళాలు పగల కొట్టి ఉండటం, పక్కనే ఉన్న హుండీ తెరిచి ఉండడంతో దొంగలించినట్టు గమనించారు. వెంటనే ఆలయ కమిటీకి సమాచారం ఇవ్వగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వేమన తెలిపారు.

మున్సిపల్ కార్మికుల

కలెక్టరేట్ ముట్టడిలో ఉద్రిక్తత

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు సోమవారం చేపట్టిన చలో కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లాలోని అన్నీ మున్సిపాలిటీల నుంచి వచ్చిన కార్మికులు తొలుత కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. కార్మికుల నినాదాలతో కలెక్టరేట్ ప్రాంతం మార్మోగింది. అనంతరం కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు ప్రయ త్నించారు. కార్మికులు లోనికి వెళ్లకుండా పోలీసులు బారికేడ్లు అడ్డం పెట్టారు. బారికేడ్లు దాటి లోనికి వెళ్లేందుకు ప్రయత్నించిన సిఐటియు, మున్సిపల్ యూనియన్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, కార్మికుల మధ్య పెనుగులాట, వాగ్వివాదం చోటు చేసుకుంది. అరెస్టు చేసిన వారిని పోలీసు వ్యాన్ ఎక్కించి పోలీసు స్టేషన్‌కు తరలించేందుకు ప్రయత్నించగా కార్మికులు పోలీసు వ్యాన్‌కు అడ్డు తగిలారు. వ్యాన్ ముందు బైటాయించారు. దీంతో పోలీసులు కొద్ది సేపటి తరువాత అరెస్టు చేసిన వారిని విడుదల చేశారు. నాయకుల అరెస్టును నిరసిస్తూ కార్మికులు చర్చిసెంటర్‌లో మానవహారం నిర్వహించారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గత మూడు నెలల నుంచి యూనియన్ ఆధ్వర్యంలో దశలవారీ పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ ముట్టడిని సోమవారం చేపట్టినట్లు తెలిపారు. పలు దపాలుగా సమస్యలను ప్రభుత్వం దృష్టికి, మున్సిపల్ మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోగా పోలీసులను ప్రయోగించి ఉద్యమాలను అణచివేసే ప్రయత్నం చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు చేపట్టిన ప్రజా సంకల్పయాత్రలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని, లేని పక్షంలో సమాన పనికి సమాన వేతనం ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చి నేటికి నాలుగున్నరేళ్లు గడిచినా ఒక్క కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికుడిని కూడా రెగ్యులర్ చేయలేదన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్ విభాగం కార్మికుల సమస్యలు పరిష్కరించే విషయంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. ఒకే పని చేసే కార్మికులకు అనేక వ్యత్యాసాలతో జీతాలు చెల్లిస్తుందన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాల కోసం తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పనిచేసే మున్సిపల్ కార్మికుల న్యాయమైన కోర్కెల పరిష్కా రానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి టి. మహేష్, నాయకులు జి.రమేష్, తంబి శ్రీనివాసులు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇట్టా నాగయ్య, నగర అధ్యక్ష, కార్యదర్శులు కె.గోపి, రత్నకుమారి, నగర వర్కింగ్ సెక్రటరీ శ్రీరామ శ్రీనివాసరావు, టి.విజయ, రంపతోటి శ్రీనివాసరావు, కాకుమాను వెంకటేశ్వర్లు, ఖాదర్ వలి, కోటేశ్వరరావు, యోహాను పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాలం సుబ్బారావు



నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు



కార్మికులను అడ్డుకుంటున్న పోలీసులు